నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899. NT-331758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ఉత్తమ ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న అల్ఫోర్ అధినేత నరేందర్‌రెడ్డి, టస్మా నాయకులు

సీసీసీ నస్పూర్, సెప్టెంబర్ 6: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని అల్ఫోర్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుని శుక్రవారం సీసీసీ నస్పూర్ ఎంఎం గార్డెన్‌లో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నస్పూర్ పట్టణ ట్రస్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అల్ఫోర్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డితో పాటు ఎంఈవో పోచయ్య, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్రపాణి, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, సింగరేణి సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, తదితరులు జ్యోతిప్రజ్వలన చేసి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు.

బాధ్యతలు స్వీకరించిన శ్రద్ధ

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 6 : కాగజ్‌నగర్ డివిజన్ సబ్‌కలెక్టర్‌గా శ్రద్ధ శుక్లా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆర్డీ వో సురేశ్‌కుమార్, తహసీల్దార్ కిరణ్‌కుమార్, డీఏవో నాగరాజులు పుష్పగుచ్ఛం అందించి ఆమెకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

నస్పూర్, సెప్టెంబరు 6 : వర్షాల నేపథ్యంలో ఆయిల్‌ఫాం తోట లసాగులో రైతులు జాగ్రత్తలు తీసుకోని పంటను కాపాడుకోవాలని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి అనిత ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాలు తగ్గిన వెంటనే తోటల్లో నిఇచిన నీటి ని కాలువల ద్వారాత్వరగా బయటకు పంపించాలన్నారు. వంగిన తేల మొక్కలను కర్ర ఊతమిచ్చు మొక్కను నిల బెట్టాలన్నారు. లేత మొక్కలకు 1 గ్రాము కార్బండా జిమ్ మందును ఒక లీటరు నీటిలో కలిపి ఆ ద్రావణాన్ని ఒక్క మొక్క మొవ్వలో 100 మిల్లీ లీటర్ల చొప్పున పోసినట్లయితే మోపు కుళ్లు తెగులు రాకుండా అరికట్టవచ్చని తెలిపారు.

అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కాసిపేట, సెప్టెంబర్ 6 : మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అందె నాగ మల్లయ్య తెలిపారు. పీజీటీ సివిక్స్ సబ్జెక్టును బోధించేందుకు ఎంఏ పొలిటికల్ సైన్స్, సోషల్ బీఈడీ, టెట్ అర్హత గల అభ్యర్థులు 10వ తేదీలోపు కాసిపేట మోడల్ స్కూల్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 9550932264 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

మంచిర్యాల డిగ్రీ కళాశాలలో మట్టి గణపతులను అందిస్తున్న విద్యార్థులు

కాసిపేట : దేవాపూర్‌లో ర్యాలీ తీస్తున్న డీఏవీ ఓరియంట్ జ్ఞాన్ మందిర్ విద్యార్థులు

మట్టి గణపతులను పూజించాలి

- పర్యావరణాన్ని రక్షించుకోవాలి
- శాంతియుతంగా గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి
- అధికారుల సూచన
- జిల్లాలో మట్టి విగ్రహాల పంపిణీ
- నేడు వినాయక చవితి
- ముస్తాబైన మండపాలు

విఘ్నాలు తొలగించే వినాయకుడిని కొలిచే వేళయింది. గణేశ్ నవరాత్రోత్సవాలకు ఊరూవాడా సిద్ధమైంది. సర్వాంగ సుందరంగా ముస్తాబైన మండపాల్లో ప్రతిమలను ప్రతిష్టించి, నేటి నుంచి తొమ్మిది రోజులపాటు భక్తి శ్రద్ధలతో పూజించేందుకు భక్తజనం రెడీ అయింది. శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని యంత్రాంగం సూచిస్తున్నది. ప్లాస్టర్ ఆఫ్ ఫారిస్ విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు పొంచి ఉండగా, మట్టి గణపతికే ప్రజానీకం మొగ్గుచూపుతున్నది.

నస్పూర్/మంచిర్యాలఅర్బన్/కోటపల్లి/ హాజీపూర్ /మంద మర్రి/తాండూర్/దండేపల్లి/శ్రీరాంపూర్ /ఆసిఫాబాద్‌టౌన్/కాగజ్‌నగర్/కాసిపేట/తాండూర్ / వేమనపల్లి/బెల్లంపల్లి/రెబ్బెన/జైపూర్/ సెప్టెంబర్ 6 : పర్యావరణ పరిరక్షణ కోసం అందరు మట్టి విగ్రహాలను పూజించాలని జిల్లా అటవీ శాఖ అధికారి శివ్‌ఆశిష్‌సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా సైన్స్ కేంద్రంలో విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 100 మంది విద్యార్థులు పాల్గొ ని మట్టితో గణపతి విగ్రహాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో డీఈవో యాదయ్య, ఫారెస్టు డివిజనల్ ఆఫీసర్ సర్వేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, ఫారెస్టు రేంజ్ అధికారి రత్నాకర్‌రావు, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు. మంచిర్యాలలోని శ్రీచైతన్య స్కూల్ లక్ష్మీనగర్ బ్రాంచీలో ముందస్తు వినాయక చవితి వేడుకలు శుక్రవారం నిర్వహించారు.

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. వాటిని చుట్టు పక్కల వారికి, అధ్యాపకులకు అందజేశారు.

గణేష్ నవరాత్సులను శాంతియుతంగా నిర్వహించుకోవాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గణేష్ మండలికి బాధ్యత, సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లు, నిర్వాహకులు ఉండే విధంగా చూసుకోవాలన్నారు.

మట్టి గణపతులను ప్రతిష్టించి పూజలు చేసి నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వర్‌రావ్ అన్నారు. కోటపల్లి మండలంలోని కొల్లూ రు దేవులవాడ, బబ్బెరచెలుక గ్రామ పంచాయితీలలో పర్యటించిన డీపీవో దేవులవాడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు తయారు చేస్తున్న మట్టి గణపతులను చూసి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో ఓరియంట్ యూనిట్ హెడ్ బాల గిరిధర్, సీనియర్ హెచ్‌ఆర్ జీఎం ఆనంద్ కులకర్ణి ఆధ్వర్యంలో డీఏవీ ఓరియంట్ జ్ఞాన్ మందిర్ పాఠశాల విద్యార్థులు వినాయక నవరాత్రుల సందర్భంగా అందరూ మట్టి విగ్రహాలను వాడాలని కోరుతూ ర్యాలీ తీశారు. వాతావరణం, నీటి కాలుష్యం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు. మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినాయక చవితిని పునస్క రించుకొని మంచిర్యాల సఖీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో విద్యార్థులకు మట్టి వినాయకుల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

హాజీపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని హాజీపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రావ్ దేశ్ పాండే, ఎస్సై గోపతి సురేశ్‌లు అన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జీ.దేవేందర్ అన్నారు. వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని మందమర్రి పట్టణంలోని సింగరేణి సీఈఆర్ క్లబ్ ఆవరణలో ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.

గణేష్ నవరాత్రులను శాంతియుతంగా జరుపుకోవాలని తాండూర్ ఎస్ఐ డీ కిరణ్‌కుమార్, ఎంపీడీవో పీ శ్రీనివాస్ కోరారు.

దండేపల్లి మండలంలోని గుడిరేవు ప్రాథమిక పాఠశాలలో పర్యావరణహితం కోసం విద్యార్థులచే మట్టి గణపతులు తయారు చేయించారు.

శ్రీరాంపూర్ కాలనీ సేవా భవన్‌లో జీఎం ఆఫీస్ ఉద్యోగులకు సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు రాధాకుమారి ఇంచార్జి జీఎం శ్రీనివాస్‌తో కలిసి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

గణపతి నవరాత్రులను పురస్కరించుకోని నిర్వహించనున్న ఉత్సవాల్లో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో పాటు మండలంలో వినాయక మండపాలు ముస్తాబు అయ్యాయి.

పండుగలను సామరస్యంగా నిర్వహించుకోవాలని కుమరం భీం కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో పండుగల నేపథ్యంలో హిందూ, ముస్లింలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండుగలను ఆనందోత్సావాల మధ్య జరుపుకోవాలని సూచించారు. కాగజ్ నగర్ డివిజన్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆర్డీవో సురేష్, తహసీల్దార్ కిరణ్‌కుమార్, డీఏవో నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

తాండూర్‌లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో పీ శ్రీనివాస్, ఎస్ఐ డీ కిరణ్‌కుమార్, అధికారులు, పలు పార్టీల నాయకులు అన్నారు.

డీజేలు వాడకూడదని, మండపం వద్ద పేకాట ఆడడం, అశ్లీల పాటలకు నృత్యాలు చేయడం చేస్తే చర్యలు తీసుకుంటామని వేమనపల్లి ఎస్ఐ శ్యామ్ పటేల్ సూచించారు.

అధికారుల సమన్వయంతో వినాయక చవితి పండుగను విజయవంతం చేయాలని ఆర్డీవో హరి కృష్ణ తెలిపారు.

నిర్వహకులు గణనాథుడిని ప్రతిష్టించుకునే వారు కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని, పర్మిషన్లు తీసుకోవాలని రెబ్బెన తహశీల్దార్ రామ్మోహన్‌రావు సూచించారు.

జైపూర్ మండలంలో గణేష్ మండపాలు ఏర్పాటు చేయు నిర్వాహకులు అనుమతి తప్పనిసరి తీసుకోవాలని శ్రీరాంపూర్ సీఐ మోహ న్ అన్నారు.

హెచ్ఎంను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

జన్నారం అక్కపెల్లిగూడ ప్రధానోపాధ్యాయుడు జాజాల శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జన్నారం, సెప్టెంబర్ 6 : మండలంలోని అక్కపెల్లిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన హెచ్ఎం జాజాల శ్రీనివాస్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందినందుకు బీఆర్ఎస్ నాయకులు, కోఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, పజల్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, పట్టణ అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్‌గౌడ్‌లు పూలమాలలువేసి శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో వోలాల నర్సగౌడ్, శ్రీదర్‌రావు, దుమల్ల ఎల్లయ్య, రాజునాయక్‌లు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన శాస్త్ర వేత్తలు

చెన్నూర్ రూరల్, సెప్టెంబర్ 6: చెన్నూర్ మండలంలో వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటలను రాష్ట్ర విశ్వ విద్యాయలం వారి కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూర్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటలను పరిశీలించారు. మండలంలోని అక్కెపల్లి, కిష్టంపేట గ్రామంలో పత్తి పంటలను క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. కృషి విజ్ఞాణ కేంద్రం కోఆర్డినేటర్ శివ కృష్ణ రైతులకు పలు సూచనలను అందించారు. పత్తి పంటలలో తీసుకోవలిసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రసాద్, తిరుపతి, నాగరాజు, మండల వ్యవసాయ శాఖ అధికారి మార్కు గ్లాడ్ స్టన్, ఏఈవోలు రాజు, రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ

చెన్నూర్, సెప్టెంబర్ 6: చెన్నూర్ పట్టణంలో అమృత్ పథకం ద్వార రూ 31కోట్లతో నిర్మించే వాటర్ ట్యాంకు నిర్మాణం పనులకు ఎంపీ వంశీ, ఎమ్మెల్యే వివేక్‌లు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు త్రాగు నీటి సమస్య లేకుండా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అర్చనా గిల్డా, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, మాజీ జడ్‌పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపాలిటీ అధికారులు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఇల్లు దగ్ధం

దహేగాం, సెప్టెంబర్ 6 : కాసిపేట మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన గురుండ్ల వెంకటి ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధమైయింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం పూజ చేసి దేవుని వద్ద దీపం వెలిగించి భోజనం చేసిన అనంతరం వ్యవసాయ పనుల నిమిత్తం చేనుకు వెళ్ళామన్నారు . వెలిగించిన దీపం ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి సమీపంలో ఉన్న దుస్తులకు అంటుకోవడంతో ఇంటిలో ఉన్న 20వేల రూపాయలతో పాటు దుస్తులు ఇతర సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించి వేడుకున్నాడు.

రైలు ఢీకొని ఒకరి మృతి

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 6: రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు మంచిర్యాల జీఆర్‌పీ ఎస్ఐ సుధాకర్ తెలిపారు. శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం చున్నంబట్టివాడకు చెందిన తన్నీరు రవి (37) ఉదయం ఇంటి నుంచి పని కోసం బయలుదేరగా రాజీవ్‌నగర్ నుంచి మంచిర్యాలకు వెళ్లే మార్గమధ్యలో అండర్ బ్రిడ్జి వద్ద బ్రిడ్జి కింద నీళ్లు ఉండడంతో తన వెంట ఉన్న మహేశ్‌ను బైక్‌ను నీటిలోనుంచి తీసుకరమ్మని తను రైలు పట్టాలు దాటి వస్తానని చెప్పాడు. పట్టాలు దాటుతుండగా రవీంద్ర ఖని మంచిర్యాల రైల్వే స్టేషన్ల మధ్య గుర్తుతెలియని రైల్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

స్టెరిలైజేషన్ కేంద్రానికి స్థల పరిశీలన

బెల్లంపల్లి, సెప్టెంబర్ 6 : కుక్కల బెడద నివారించ డానికి త్వరలో ఏర్పాటు చేయబోయే స్టెరిలైజేషన్ కేంద్రానికి స్థల పరిశీలనకు మున్సిపాలిటీ ఆధ్వర్యం లో చర్యలు చేపట్టారు. శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్ షేక్ ఆస్మాతో కలిసి ఎల్లందు క్లబ్ సమీపంలో స్థలాన్ని పరిశీ లించారు. కుక్కలతో మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డుల ప్రజలు ఇబ్బందులు కలగకూడదని వ్యాప్తి అరికట్టడానికి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. త్వరలోనే పట్టణంలో కుక్కల బెడద ఎక్కడికక్కడ తగ్గుముఖం పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్రామసభలో వివాదం

జైపూర్, సెప్టెంబర్ 6 : మండలంలోని రామరావుపేట గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన దుబ్బపల్లి గ్రామంలో శుక్రవారం రెవెన్యు, సింగరేణి అధికారులు కలిసి నిర్వహించిన గ్రామసభలో వివాదం తలెత్తింది. శ్రీరాంపూర్ ఓసీ విస్తరణలో భాగంగా దుబ్బపల్లిలో నివాసాల సర్వేపై వివాదం నెలకొంది. నిర్వాసితుల జాబితాలో అక్రమాలు జరిగాయని ఈ విషయమై పలువురు కోర్టును ఆశ్రయించగా అప్పటి కలెక్టర్ మరోసారి పారదర్శకంగా సర్వే చేయాలని అప్పటి అదనపు కలెక్టర్ రాహూల్‌ను విచారణ అధికారిగా నియమించారు. ఈ సర్వే జరుగక పోగా శుక్రవారం ముందస్తు సమాచారం లేకుండా రెవెన్యూ అధికారులు, సింగరేణి అధికారులు ఉదయం సర్వేకోసం వచ్చారు. 12 గంటల ప్రారంభమైన గ్రామసభలో అర్హులకు న్యాయం జరగడం లేదంటూ వివాదం తలెత్తింది. కాగా గ్రామసభలో పాల్గొన్న డిప్యూటి తహశీల్దార్ గోవింద్ తహశీల్దార్ పదోన్నతిపై బదిలీపై వెళ్ళనుండగా హడావుడిగా గ్రామసభ నిర్వహించడంపై పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పారదర్శకంగా సర్వే నిర్వహించి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని నిర్వాసితులు పేర్కొంటున్నారు.

వేజ్‌బోర్డ్ పెన్షన్‌ను అమలు చేయాలి

మందమర్రి, సెప్టెంబర్ 6 : సింగరేణిలో పని చేసి పదవీ విరమణ పొందిన విశ్రాంత కార్మికులకు 11వ వేజ్‌బోర్డు రివైజ్డ్ పెన్షన్‌ను వెంటనే అమలు చేయాలని సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం నాయకులు యాజమాన్యాన్ని కోరారు. మందమర్రి పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము సింగరేణి సంస్థలో 30 నుంచి 35 సంవత్సరాలు పాటు ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందామన్నారు. విధుల నిర్వహణ సమయంలో వాతావరణ ప్రభావం వలన తాము అనారోగ్యాలతో బాధపడుతున్నామని వారు తెలిపారు. తాము పదవీ విరమణ చేసిన సందర్భంగా సింగరేణి యాజమాన్యం చెల్లించిన సర్వీస్, సీఎంపీఎఫ్ డబ్బులు తమ పిల్లల చదువులు, వివాహాలకే సరిపోయాయని వారన్నారు. తాము పెన్షన్ పైననే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటీయుసీ, ఐఎన్‌టీయుసీ నాయకులు కలుగ జేసుకుని తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో విశ్రాంత కార్మిక సంఘం నాయకులు రేణుకుంట్ల కొమరయ్య, బొలిశెట్టి రాజన్న, పోలు సంపత్, జక్కని రాజయ్య, శనిగారపు రాజేశ్, రమణ, లచ్చయ్య, ముడిమడుగుల శంకర్, వాసాల శంకర్, చిప్పకుర్తి గట్టయ్య, నాయిని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పొంకల్ జన్నారం శాఖ
పొంకల్ గ్రామం, జన్నారం మండలం,
మంచిర్యాల జిల్లా. ఫోన్: 8356804141
ఇ-మెయిల్: UBIN0804142@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పొంకల్ జన్నారం శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 8,11,942.30 (ఎనిమిది లక్షల పదకొండు వేల తొమ్మిది వందల నలభై రెండు రూపాయల ముప్పై పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలు: 1) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర కిరాణా మరియు జనరల్ స్టోర్స్, ప్రొప్రైయిటర్: గోలి చంద్రమౌళి, 2) సహ దరఖాస్తుదారు/హామీదారు: శ్రీ బండారు మారుతి రాజు** వారిని కోరుతూ 05-09-2022 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **27 ఆగస్టు 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 30-04-2024 నాటికి **రూ. 8,11,942.30 (ఎనిమిది లక్షల పదకొండు వేల తొమ్మిది వందల నలభై రెండు రూపాయల ముప్పై పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

శ్రీ గోలి చంద్రమౌళికి చెందిన జన్నారం మండలం మరియు పొంకల్ గ్రామం వద్ద గల సుమారు 86.66 చదరపు గజాల విస్తీర్ణం మంచిర్యాల జిల్లా మరియు లక్సెట్టిపేట ఉప-జిల్లా యొక్క రిజిస్ట్రేషన్‌తో సర్వే నం.381లో ప్లాట్ కలిగిన ఆస్తి యావత్తు. (డీడ్ నం.155/2016 డీడ్ తేది 02-02-2016లో పేర్కొన్న ఆస్తి వివరణ) తూర్పు: గుండా సుధాకర్ భూమి, పడమర: వెండార్ భూమి, ఉత్తరం: 6-0" రోడ్డు, దక్షిణం: బండారి రాజలింగం ఇల్లు.

తేది: 02-09-2024
ప్రదేశం: జన్నారం
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పొంకల్ జన్నారం శాఖ
పొంకల్ గ్రామం, జన్నారం మండలం,
మంచిర్యాల జిల్లా. ఫోన్: 8356804141
ఇ-మెయిల్: UBIN0804142@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పొంకల్ జన్నారం శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 5,24,923.40 (ఐదు లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయల నలభై పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలు: 1) శ్రీ నిమిష కవి రాజేష్ 2) సహ దరఖాస్తుదారు/హామీదారు: శ్రీ గుర్రం మోహన్ రెడ్డి** వారిని కోరుతూ 05-09-2022 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **27 ఆగస్టు 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 28-10-2022 నాటికి **రూ. 5,24,923.40 (ఐదు లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయల నలభై పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

శ్రీ నిమిషకవి రాజేష్ పేరున 46.00 చదరపు గజాల విస్తీర్ణంతో జన్నారం రెవెన్యూ మండలం మరియు పొంకల్ గ్రామం వద్ద గల ఇంటి నం 4-127/2, సర్వే నం. 383/2/1/2 వద్ద గల రోలింగ్ షట్టర్‌తో ఒక షాప్ కలిగిన ఆర్‌సిసి ఫ్రేమ్డ్ భవనం యావత్తు. తూర్పు: నిమిషకవి నర్సింగం & బ్రదర్స్ భూమి, పడమర: నిమిషకవి లక్ష్మీనారాయణ భూమి, ఉత్తరం: నిమిషకవి నర్సింగం & బ్రదర్స్ భూమి, దక్షిణం: లక్సెట్టిపేట, నిర్మల్ రోడ్డు.

తేది: 02-09-2024
ప్రదేశం: జన్నారం
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సీజనల్ వ్యాధులపై అవగాహన

లక్సెట్టిపేట, సెప్టెంబర్ 6 : మండలంలోని వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దవాఖాన సూపరిండెంట్ డాక్టర్ సతీష్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. జ్వరం, నొప్పులు ఇతర సమస్యలు ఏవీ ఉన్న వెంటనే ఆసుపత్రికి వచ్చి వైద్యులను సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిల్ ఆంజనేయులు, హెల్త్ సూపర్‌వైజర్ మారత, ఎంఎల్‌హెచ్‌పీ నవ్యతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

దండేపల్లి, సెప్టెంబర్ 6 : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన పాత రమేష్‌ను దండేపల్లి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.అతని బోధనపరమైన, బోధనేతర సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం శంకర్‌గౌడ్, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మట్టి గణపతి విగ్రహాల పంపిణీలో జీఎం శ్రీనివాస్

రెబ్బెన, సెప్టెంబర్ 6: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్ పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియా లోని గోలేటి డిస్పెన్సరీ వద్ద గల బస్‌షెల్టర్ వద్ద శుక్రవారం సింగరేణి పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా జీఎం విగ్రహాలు అందించిన అనంతరం మాట్లాడుతు మట్టితో తయారు చేసిన గణనాథులను పూజిస్తే పర్యవరణం కు ఎలాంటి హాని ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్యా మొగిలి, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, ఎన్విరాన్‌మెంట్ అధికారి రమేశ్, ఎంవీటీసీ మేనేజర్ విజయ్‌సింగ్‌ఇందా, సీనీయర్ పీవో ప్రశాంత్ లతో పాటు పలువురు ఉన్నారు.

అథ్లెటిక్స్ క్రీడలు ప్రారంభం

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 6 : శ్రీరాంపూర్ ఏరియా వార్షిక క్రీడల్లో భాగంగా శుక్రవారం ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ క్రీడా పోటీలను డీజీఎం పర్సనల్ అరవిందరావు ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడాపోటీల్లో ప్రతిభా కబనబర్చి సంస్థకు పేరు తీసుకురావాలని కోరారు. క్రీడా స్ఫూర్తితో ఆడి సింగరేణి, కోలిండియా స్థాయిలో రాణించాలన్నారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణలో బాగంగా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని, యువ కార్మికులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం రాజేశ్వర్, డబ్ల్యుపీఎస్‌జీఏ గౌరవ కార్యదర్శి సృజన్‌పాల్, సూపర్‌వైజర్ చాట్ల అశోక్, కోఆర్డినేటర్ సకినాల నర్సయ్య, జనరల్ కెప్టెన్ మల్లెత్తుల శ్రీనివాస్, ఇండోర్ కెప్టెన్ తోట సురేష్ ఉన్నారు.

రాజీవ్‌నగర్ పీహెచ్‌సీ తనిఖీ

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 6 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీ రికార్డులను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జనాభాను ఉప కేంద్రంలో వారీగా వివిధ భాగాలుగా విభజించి అన్ని ఆరోగ్య కార్యక్రమాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని చూసించారు. పీహెచ్‌సీ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, మందుల, వ్యాక్సిన్‌ల వివరముల గురించి తెలుసుకొని తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. డీపీవో ప్రశాంతి, పీహెచ్‌సీ వైద్యుడు డా.అశోక్ సిబ్బంది ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాది

మందమర్రి రూరల్, సెప్టెంబరు 6 : రక్షణ చట్టాలపై అందరికీ అవగాహన అవసరమని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులు అన్నారు. గురువారం స్థానిక సింగరేణి మహిళా కళాశాల విద్యార్థినులకు న్యాయ అవగాహన (మహిళా చట్టాల)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణకు ప్రభుత్వం పటిష్ఠమైన చట్టాలు అమలు చేస్తుందన్నారు. విద్యార్థినులు హక్కులను పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎండి సంధాని,ఆర్‌ఆర్ రాములు, కళాశాల కరస్పాండెంట్ హిరాలాల్, ప్రిన్సిపాల్ సుష్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

మందమర్రి, సెప్టెంబర్ 6: క్యాతనపల్లి మున్సిపాలిటీలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కుర్మపల్లి గ్రామ సమీపంలోని జాతీయ రహదారి పై శుక్రవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎన్‌హెచ్‌ఏఐలో పని చేస్తున్న సోమగూడెంకు చెందిన నందులాల్(40)తో పాటు బాలుస్వామి, రంజిత్ అనే ఇద్దరు వ్యక్తులు జాతీయ రహదారి పై పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. కుర్మపల్లి స్టేజీ సమీపంలో పెట్రోలింగ్ వాహనాన్ని లారీ ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడిన నందులాల్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు, బాలుస్వామి, రంజిత్‌లు చికిత్స పొందుతున్నారని ఎస్ఐ తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ లారీతో పాటు పారిపోతుండగా వెంబడించి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పేకాటరాయుళ్లపై కేసు నమోదు

దండేపల్లి, సెప్టెంబర్ 6: మండలంలోని మాదాపూర్ గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉదయ్‌కిరణ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి వెళ్లగా పేకాట ఆడుతున్న నితిన్, శంకర్, రాజయ్య, తగరపు హరీష్, జీవన్ వద్ద నుంచి రూ.1800, పేక ముక్కలు, 4 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామని ఎస్ఐతెలిపారు.

బాధిత మహిళను

పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

బన్సీలాల్‌పేట్, సెప్టెంబర్ 6 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఆటోడ్రైవర్ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆదివాసీ మహిళను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. శుక్రవారం సికింద్రాబాద్‌లోని గాంధీ దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితురాలిని చూసి, ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారిని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆదివాసీ మహిళపై ఇలా దాడి చేయడం దారుణమన్నారు. నిందితుల పట్ల కఠినంగా వ్యవహరించాలని డీజీపీని ఆదేశిస్తున్నామని తెలిపారు. ఇటీవల దళితులు, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు ఎక్కువయ్యాయని, ప్రభుత్వం ఇలాంటి ఘటనలను ఎందుకు నివారించలేకపోతున్నదని ప్రశ్నించారు. కమిషన్ సభ్యులు నీలా దేవి, కే.లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రాంబాబు నాయక్, దళిత్ బహుజన ఫ్రంట్ నాయకులు శంకర్, పులి కల్పన పాల్గొన్నారు.

ఆరోపణలను ఖండిస్తున్నాం

హాజీపూర్, సెప్టెంబర్ 6 : తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీ పైన లచ్చి రెడ్డి రెవెన్యూ సంఘం జేఏసీ అని చెప్పుకునే వ్యక్తి చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామని ఉద్యోగ సంఘాల జేఏసీ అధ్యక్షులు గడియారం శ్రీహరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘ భవన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ఇటీవల రాష్ట్రంలో వచ్చిన వరదలలో తీవ్రంగా నష్ట పోయిన ప్రజానీకాన్ని ఆదుకునేందుకు ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి చైర్మెన్ మారం జగదీష్, జనరల్ సెక్రెటరీ ఏలూరి శ్రీనివాస్ రావ్, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ ఎస్ ఎం హుస్సేనీల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగుల ఒక్క రోజు మూల వేతంను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయాలని నిర్ణయం తీసుకుంటే రెవెన్యూ సంఘం విమర్శించడం సరైందికాదన్నారు. 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు జేఏసీ భాగస్వామ్యాల 205 సంఘాలు ఏక గ్రీవంగా తీర్మాణం చేశారన్నారు. రెండు, మూడు సంఘాలున్న వారు ఐక్య ఉద్యోగుల సంఘాన్ని విమర్శిచండం తగదన్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, సంఘనాయకులు పొన్న మల్లయ్య, ఉన్నారు.

లక్ష్యంతో చదవాలి

లక్సెట్టిపేట, సెప్టెంబర్ 6 : ప్రతీ విద్యార్థి ఒక మంచి లక్ష్యం ఎంచుకుని దాన్ని సాధించేందుకు పట్టుదలతో చదవాలని లక్సెట్టిపేట సీనియర్ సివిల్ జడ్జ్ అర్పిత మారం రెడ్డి అన్నారు. లక్సెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలతో పాటు బీసీ బాలికల వసతిగృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భగా జడ్జి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అందుకు చిన్నతనం నుంచి శ్రద్ధతో పట్టుదలతో చదవాలన్నారు. ఏలాంటి భయం లేకుండా ఎంతటి సమస్యనైనా ఇట్టే పరిష్కారం చేసుకునేందుకు న్యాయసేవాధికార సంస్థ మహిళలకు కల్పించిందని మహిళ చట్టాలపై విద్యార్థినులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్‌కుమార్, ఏజీపి సత్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యానారాయణ సిబ్బంది ఉన్నారు.